అడల్ట్స్ ఓన్లీ కథ A

# ఐ ప్లస్ యూ ఈజ్ వుయ్!

నారాయణ డి.వి.వి.ఎస్.

ఆడదానిగా పుట్టడమే తప్పు అని ఎవరైనా అంటే నేను నిజమే అని ఒప్పేసుకుంటాను. అవును! నా అనుభవం అలాటిది. ఏదో ఒక సిట్యుయేషన్‌ని అవకాశంగా మార్చుకుని ఆడదాన్ని అనుభవించడమే పనిగా పెట్టుకున్న అనేక మగవాళ్ళున్న ఈ ప్రపంచంలో ఎంతోమంది ఆడవాళ్ళు నాలాగే ఒప్పేసుకుంటారు!

''అనుభవాలే కదా జీవితపు సత్యాల్ని నేర్పేది!''

అతనితో పరిచయం కాక ముందైతే నాకిలాటి సత్యాలు తెలిసేవి కావు. అతనే...

''సర్వేష్''

★ ★ ★

నిజమే! నేను ముగ్గురు పిల్లలకు తల్లినయ్యాకా కాని ఆ 'అనుభవం' ఏమిటో నాకు తెలియరాలేదు. నాకు పదిహేనోఏట మూర్తితో పెళ్ళయేనాటికి మా ఇద్దరికి వయసులో పుష్కరం తేడా ఉంది!

తెలుగు సినిమాలు చూడడం, నవలలు చదవడం నాకు లేని అలవాటు! అబ్బాయిలని గమనించడం నాకు తెలియని పని. 'అబ్బాయి నచ్చాడే' అని అమ్మ అడిగినప్పుడు 'పెళ్ళయితే ఇంటర్‌లో చేరనివ్వరా?' అని అడిగాను. 'ఎంత చదివినా ఆడదాని బ్రతుకు వంటింటికి, పడక గదికి మాత్రమే పరిమితం కదే' అని అమ్మ తన అనుభవాన్ని రంగరించి చెప్పినప్పుడు కాదని ఎలా అనగలను?

పెళ్ళి పీటల మీద ఆయన నా ప్రక్కన కూర్చున్నప్పుడు ఒక మగాడి ప్రక్కన అంత దగ్గరలో మొట్టమొదటిసారిగా కూర్చున్నా సరే నాకు ఏమాత్రం థ్రిల్ కలగలేదు.


మొదటిరాత్రి నేను సిగ్గుపడాల్సి వచ్చింది. ఆ కాన్సెప్ట్ ఏమిటో నాకు తెలీకపోయినా అమ్మ నాకు 'సిగ్గు' గురించి 'సిగ్గు పడడం' గురించి ఇచ్చిన క్లాసుల వల్ల నేను విజయం సాధించాననిపించింది.

''మరీ ఇంత సిగ్గా'' అని ఆయన నన్ను దగ్గరకు తీసుకున్నప్పుడు నాకు అతని మీద జాలి వేసింది. ఆడది భర్త ముందు ఇలాటి సందర్భాలలో నటించక తప్పదేమో! నేను మొదటిసారే ఆ నటనలో సక్సెస్ అయ్యాను. ఆ తర్వాత చాలాసార్లు ఈజీగానే నటించాను! ఆయన ఆ రాత్రి ఓ డైలాగ్ చెప్పారు. 'ఐ ప్లస్ యూ ఈజ్ వుయ్!' దాని అర్థం ఏమిటో నాకంతగా బోధపడలేదు.

''నువ్వింత అందంగా ఉన్నావు కదా? నీ వెనక ఎందరు కుర్రాళ్ళు పడ్డారు?''

''నువ్వెవరినయినా ప్రేమించావా?''

''నేను అందంగా ఉన్నానా? నేనంటే నీకిష్టమేనా?''



ఇలాటి ప్రశ్నలు ఆయన నాపై సంధించినపుడు చిన్నతనంనుండి నాన్నమ్మ కథలకు అలవాటు పడ్డ నేను 'ఊహూ' అని బుర్ర అడ్డంగా ఆడించటం, 'ఊ' అని తలదించుకోవడమే నేను చేసిన పని. పాపం అది ఆయనకు చాలా సంతోషం కల్గించింది.

ఆ తర్వాత ఆయన నామీద దాడి చేసినప్పుడు ఒక ప్రక్క ఈ బరువైన పూలజడతోపాటు ఈయన బరువొకటా అని నాలో నేను బాధపడ్డాను. ఆయన నిద్రపోయినపుడు 'అమ్మయ్య చంపేశాడు రాక్షసుడు!' అనుకున్నాను నిట్టూరుస్తూ. చీరపైన అయిన రక్తం మరకలు నన్ను కంగారు పెట్టినప్పుడు 'నువ్వు నిజంగా అమాయకురాలివే' అన్నారాయన. మొదటిరాత్రి ఈ శీలపరీక్ష ద్వారానే నా కన్యాత్వాన్ని నిర్ణయించి ఆనందించాడాయన చాలామంది మగవాళ్ళలాగానే! సెక్స్ జీవితం పట్ల మగవాడు అన్నీ తెలుసుననుకునే అజ్ఞాని! ఒక దశ దాకా తనే డామినేట్ చెయ్యాలనుకుంటాడు ఆ తర్వాత 'నాకు కోపరేట్ చెయ్యవు. డల్‌గా ఉండటమేమిటి?' అని విసుక్కుంటూ భార్య లోపాన్ని ఎత్తిచూపుతూ ఆనందిస్తాడు, కాదు ఆమెని తక్కువ చేస్తాడు, చూస్తాడు కూడా!

నాకు సెక్స్‌పైన అవగాహన కల్గేసరికి పెద్దబాబు స్కూలుకెళ్తున్నాడు. పాపని ఈ ఏడాదే ఎల్.కె.జిలో వేసాం. ఏ వయసుకా ముచ్చట్లు అంటూనే ఈ పెద్దవాళ్ళు పెళ్ళి, భర్త, సంసారం అనే కాన్సెప్ట్ తెలీని వయసులోనే పెళ్ళిళ్ళు చేసి పారేస్తారు. కుటుంబపరమైన సమస్యల్నే పట్టించుకుంటారేగాని జీవితంలో మధురమైనదిగా పొందాల్సిన ఆ 'ఆనందం' గురించి మినిమమ్ ఆలోచించరు. మావారు ఎప్పుడూ నావైపునుండి ఆలోచించే మనిషి కాదు. అలాటి మనిషే అయితే పాతికకి ఒక సంవత్సరం తక్కువ వయసు కల్గిన నాలో ఎటువంటి కోర్కెలు పుడతాయో, వాటిని అణుచుకోడానికి నేనెంత బాధపడ్తున్నానో అర్థం చేసుకునేవారు. నాకీ స్థితి కల్గడం, ఆయన మనసు, వయసు మళ్ళడం ఒకేసారి ప్రారంభమయ్యాయి. నా మనసులోనే కాదు, ఇంట్లో కూడా అలజడి రేగడం ప్రారంభమైంది. నేను నా భర్తవైపు ఆలోచించటం లేదనే విషయం కూడా చాలా లేటుగా తెలిసింది నాకు.

★ ★ ★

మా మరిది పెళ్ళయింది. వైవాహిక జీవితానుభూతుల్ని వాళ్ళు నా కళ్ళముందే తిరుగుతూ పంచుకోవడం వల్ల నాకు జరిగిన నష్టం ఏమిటో, నేను పోగొట్టుకున్నదేమిటో అప్పుడు తెలిసి వచ్చింది. మా మరిది ట్రాన్స్‌ఫర్‌పై వేరే ఊరు వెళ్ళిపోయినా వాళ్ళు కదిల్చి, వదిల్చిపోయిన నిరాశానిస్పృహల నీడలు నన్ను వెంటాడుతూ వచ్చాయి. అవే నాలోని కోరికల తీవ్రతని పెంచాయి.

నా స్నేహితురాళ్ళు ఎంతోమంది ఇరవై ఏళ్ళ వయసు దాటాకా పెళ్ళిళ్ళు చేసుకోవడం, తమ పరిపూర్ణ స్త్రీత్వాన్ని, శృంగార రసానుభూతుల్ని కలగలిపి భర్తలకి అందించి వాళ్ళ సాంగత్యంలో తాము ముద్దయి, భర్తల్ని ముద్దుముచ్చటలలో ముగ్ధుల్ని చేస్తున్న ఆనంద కేళుల అనుభవ పరంపరలు నాలోని కోరికల కళ్ళాలను విప్పేశాయి.

ఇవన్నీ ఒక కోణంలో ప్రేరేపిస్తే, పెరుగుతున్న ఆధునిక సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి ప్రతీకలైన టీవీ, సినిమాలు కూడా నాలో కలిగే కోరికల మంటల జ్వాలలను ప్రజ్వలింపజేసాయి. నా భర్తతో దాంపత్య ప్రణయకేళులను ఆడాలనుకోవడం అవసరంగా గుర్తించాను నేను.

ఉదయం లేచింది మొదలు పగలంతా చాకిరీ! సాయంత్రమయ్యేసరికి పిల్లల హోంవర్కులు చేయించి భోజనాలు పెట్టి, నిద్ర పుచ్చేసరికి ఆయన వచ్చేవారు. మా భోజనాలు అయ్యాక ఆఫీసు అలసట ఆయనను, వంటింటి అలసట నన్ను ఆక్రమించుకునేవి. కాని కోర్కెల బలంతో ఆ అలసటల్ని దూరంగా నెట్టి ఆయనకు దగ్గరయ్యేసరికి ఈ శృంగారదేవత కంటే నిద్రాదేవత ఒడిలోకి ఒదిగిపోవడం నిత్యకృత్యమైపో

## కల

**పెద్దహీరోలతో కలిసి నటించడం హీరోయిన్స్‌కి మరపురాని అనుభూతి. 'చూడాలనిఉంది'లో చిరంజీవితో కలిసి నటించి తన కలని నిజం చేసుకున్న అంజలాజవేరి ఇప్పుడు మరో సినిమాలో నటిస్తోంది. 'ఆయనతో కలిసి నటించిన సినిమాలు అన్నీ హిట్ అవుతాయి. ఇప్పుడో శంకర్‌దాదా ఎంబిబియస్‌లో ఆయన సరసన నటిస్తూ మంచి డ్యాన్స్ కూడా చేశాను. ఈ చిత్రం నాకో మంచి అనుభూతినిస్తోంది' అంటోంది అంజలా. ఈ చిత్రానికి చిన్ని ప్రకాష్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.**



యింది ఆయనకు. వార పత్రికలలోని శృంగార కథలు చదివినప్పుడు నా శరీరం దహించుకుపోవడం ఈమధ్య తరచు జరుగుతోంది!

ఇలాటి పరిస్థితుల్లోనే సర్వేష్ మా ప్రక్కవాటాలో చేరాడు!

సర్వేష్ వయసు ముప్పై ఏళ్ళులోపే! అతని భార్య సుశీల చాలా అందంగా వుంటుంది. చూట ముచ్చటైన జంట!

సర్వేష్ మా వారికి హైస్కూల్‌లో స్నేహితుడట! సుశీల మంచి కలుపుగోలు మనిషి! కరివేపాకు, పంచదార అరువులు మామధ్య సాన్నిహిత్యాన్ని పెంచాయి! ఏమైతేనేం మా కుటుంబాల మధ్య చాలా తొందరగానే స్నేహం ఏర్పడింది.

సుశీల చదువుకున్నది కావడంతో చాలా ఫ్రాంక్‌గా మాట్లాడేది!

సెక్స్‌జోక్స్, కాలేజ్ అబ్బాయిల కబుర్లు, తనకి నచ్చిన అబ్బాయిలు, నచ్చని వాళ్ళు... ఇలా ఒకటేమిటి తీరిక సమయాలలో మా నోళ్ళకే ఎక్కువ పని!

''మీవారు నిన్ను బాగా చూసుకుంటారా?'' నేను అడిగానామెను ఒకసారి.

''ఓ బాగా.. ఆయన భలే చిలిపివారు! ఒకసారి ఏమైందంటే...''

తన భర్త చేసే చిలిపిపన్లని ఏ ఆడది మరో ఆడదానితో చెప్పకూడదు, వినకూడదు కూడా! (ఈ విషయం మా ఇద్దరికీ తెలీదు)

ఎందుకంటే- పోల్చుకోవడం ఇక్కడే ప్రారంభమవుతుంది (కదా!)

సర్వేశ్ అన్నిటిలోను భార్య సంతోషానికే ఎక్కువ విలువిచ్చి మాట్లాడేవాడు. ఆమె మాటని కాదనేవాడు కాదు. ఇది నాకు అతనిపట్ల గౌరవం పెరగడానికి మరో కారణమైంది. సర్వేశ్‌తో నా భర్తని పోల్చటం నాలో ఎప్పుడో ప్రారంభమైంది. బహుశా సుశీలలోను ప్రారంభమై ఉండవచ్చు. ''మూర్తిగారు చాలా చిత్రమైన మనిషండీ! మా సర్వేష్ అయితే..'' అంటూ ఇద్దరికీ పోలిక తెచ్చి మాట్లాడుతుంది.

ఆహ్లాదకరమైన పోటీకి 'పోలిక' దారి చూపించి జీవితానికి మెరుగు పెడుతుంది. చాలా విషయాలలో ఇది సరైనదేకాని దాంపత్య జీవితంలో పోలిక పతనానికి దారి తీస్తుంది.

ఎందుకంటే-

''ఈ ప్రపంచంలో తొంభై శాతం భార్యలకి భర్తలు, భర్తలకి భార్యలు సరియైన జోడీ అనిపించరు!''

ఒకరిలో మరొకరికి బలహీనతలే ప్రస్ఫుటంగా గోచరిస్తాయి.

నా భర్త నా భర్తే! సర్వేష్‌లా ఉండాలనుకోవటం తప్పనిసరిగా తప్పే! నాకు (తెలిసి) తెలియక ఆ తప్పు చేస్తున్నానే!

★ ★ ★

సుశీలకి నాలుగో నెల వచ్చింది. ఆమెకి తరచు నా సహకారం అవసరమయ్యేది. దీనివలన సర్వేష్‌తో మరింత చేరువ ఏర్పడింది. నేను వాళ్ళింట్లో వంట చేసిపెడుతూంటే అతను అవీ ఇవీ అందిస్తూ సహకరించేవాడు. పనులు చేస్తున్నప్పుడు చేతులు తాకటం, చాలా దగ్గరగా నిలబడడం, తలలు ఢీకొనటం ఇలాటి వాటి గురించి నేను చెప్పటం అనవసరం. అవి సాధారణంగా జరిగే పనులే! సర్వేష్ ఈ విషయంలో పైకి తేలేవాడు కాదు. కాని అతనిపట్ల ఒక 'ఇష్టత' ఏర్పడింది కనుక నేను థ్రిల్ ఫీలయ్యేదానిననడం నిక్కచ్చిగా నిజాయితీయే! ఆడవాళ్ళని సమ్మోహపరిచే రూపం అతనిది. అందుకేనేమో స్త్రీ పురుషుల మధ్య కొంత దూరం చాలా అవసరం అంటారు. అది ఏదో అవుతుందన్న భయం వల్లకాదు, బాధ్యత భద్రత అని నేను చాలాసార్లు అనుకున్నాను చాలా కాలం తర్వాత!

మా కుటుంబాల మధ్య స్నేహం చాలా ఉంది. పదిరోజులకోసారి అందరం కలసి సినిమాలకి వెళ్ళడం, పార్కులు, హోటళ్ళకి వెళ్ళడం వగైరా వగైరా! సర్వేష్ చొరవ వలన మా వారు చాలా మారారు. ఎప్పుడోకాని గుమ్మం కదలని మేము తరచు ఈ ఆనందాలకి దగ్గరయ్యామంటే సర్వేష్ ప్రోత్సాహమే కారణం. ఇరుగుపొరుగు అన్న తర్వాత సహకారాలు, అరువులు, చేబదుళ్ళు తప్పవుకదా! కాని దాంపత్యసుఖాలకు ఇలాటివి వర్తింపచేయకూడదు సుమా! కాని నా విషయంలో ఇది జరిగింది- సుశీల ఏడో నెలలో పురిటికి పుట్టింటి కెళ్ళినప్పుడు!

★ ★ ★

ఈమధ్య నా మనసు బాగుండడం లేదు. చికాకులు ఎక్కువయ్యాయి. మూడు నెలల కాలంలో ఒక్కసారి కూడా అచ్చటముచ్చట తీరకపోయేసరికి నాలో అసహనం, ఆవేశం పెరిగిపోయాయి.

ఆయన ఆఫీసు పనిమీద ఉదయం వూరెళ్ళడానికి సిద్ధమవుతున్నారు. పబ్లిక్ హాలిడే కావడంతో పిల్లల అల్లరి ఎక్కువయిపోయింది. దానితో నేను బాబుని రెండు వాయించాను. ఆయన వారించబోయారు. నేను ఎదిరించాను. మాటకు మాట పెరిగింది. ''ఏం బావుకోడానికి ఈ సంసారం? ఒక ముద్దు ముచ్చట లేదు. యంత్రంలా పని చేయడమే. ఛీ..పాడు బ్రతుకు'' అన్నాను.

నిజానికి ఆయన తప్పేం లేదు. ఉక్రోషం అంతా నాదే! ఆయన చాలా శాంతంగా ''నీకూ కోపం వస్తూందే!'' అని నెమ్మదిగా భోజనం చేసి వెళ్ళిపోయారు. నా బాధ ఇంకా పెరిగిపోయింది. ఆయన శాంతం

## శ్రద్ధ

**తారలు సినిమాల్లోకి వచ్చాక ఆహార వ్యవహారాల్లో చాలా శ్రద్ధ తీసుకుంటారు. అయితే కొన్నాళ్ళు బిజీగా ఉండి ఆ తర్వాత సినిమాల్లోకి మళ్లీ వస్తే వారిలో చాలా మార్పు కన్పిస్తుంది. ఆహారం విషయంలో వారి క్రమశిక్షణ, శ్రద్ధ తగ్గిపోతుంది. అయితే తానిలా ఉండలేనని, అవకాశాలు వచ్చినా, రాకున్నా ఏమైనా నా జీవనశైలి మారదంటోంది మమతా కులకర్ణి. 'రోజూ వెరైటీ ఫుడ్ తినే అలవాటు నాకుంది. రొట్టెలు, మొక్కజొన్న, జావ తింటాను. సీ ఫుడ్స్ అంటే నాకెంతో ఇష్టం' అని ఆనందంగా చెబుతోంది.**



నన్ను మరింత వేధించింది. పిల్లలు ఆటలకి పోవడంతో నేను వెక్కి వెక్కి ఏడుస్తూ మంచాన్ని ఆశ్రయించాను. హఠాత్తుగా నా తలమీద చెయ్యిపడేసరికి ఉలిక్కిపడి లేచాను.

సర్వేష్!

అతన్ని చూసేసరికి ఎందుకో దుఃఖం ఆగలేదు. రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని ఏడ్వసాగాను.

అతను నా ప్రక్కన కూర్చుని నా తలని తన భుజాలకి ఆనించుకుని తల నిమరసాగాడు. నాకది ఎంతో ఓదార్పు అనిపించింది.

సానుభూతి, ఓదార్పు ప్రతీ మనిషికి అవసరమే! కాని నేను పొందే ఓదార్పు ఎలాటిది? దాని పర్యవసానం?

నా ఏడుపు ఆగాక "అనూరాధా! మీరిలా ప్రతీ చిన్నదానికి అలా విరుచుకుపడడం న్యాయమా?" అని అడిగాడు నా చెంపని నిమురుతూ.

నేను 'ప్రతీ చిన్నదానికి' అన్న మాటకి రెచ్చిపోయాను.

"అంటే జరిగిన దానిలో నాదే తప్పంటారా? ఎంతైనా మగవారు కదా!"

నా కోపం చూసి అతను నవ్వాడు. "ఎందుకంత కోపం? మీరు కోపంలో చాలా బాగుంటారు కదాని తరచుగా కోపం తెచ్చుకోవద్దు" అన్నాడు.

"నేనూ మనిషినే!"

"కాదన్నానా? తప్పు మీది కాదు వాడిదే..కాని.."

అతని మాటలు నాలో అసహనాన్ని పెంచాయి. "నాకూ కోర్కెలుంటాయి. ఎంత విడమరచి చెప్పినా నవ్వుతూ వదిలేస్తారే కాని నా సమస్యని అర్థం చేసుకోరు" అన్నాను.


అతను నా నుదురును తన తలతో ఢీ కొట్టి "మీ పరిస్థితి నాకు తెలుసు. మీ వైపు న్యాయం ఉంది కూడా! మీలాటి అందమైన, తెలివైన భార్య దొరకడం మావాడి అదృష్టం. వాడు ఆ విషయాన్ని గుర్తించకపోవడం మీ దురదృష్టం. కానీ సమస్యకు పరిష్కారం గొడవలు కావుగా!" అన్నాడు.

"అంటే..నేను గొడవలు తెస్తున్నాననేది మీ అభిప్రాయమా?" అతని చేతులు నా నడుముని, ఉదరభాగాన్ని తడుముతున్నాయన్న విషయాన్ని నేను గమనించి కూడా వూరుకున్నాను.

"మీరు చేసే గొడవ వల్ల ఇంటి గౌరవం దెబ్బ తినదా? మీ పిల్లల భవిష్యత్తు పాడవదా?"

నేను ఆలోచనలో పడ్డాను. సర్వేశ్ చెప్పేది నిజమే!

అతని చేతులు నా గుండెలపైకి చేరాయి. అతని పెదాలు నా చెవి దగ్గర మెల్లగా మాట్లాడుతున్నాయి.



"ఇలా నిలదీస్తే వాడు, మీ మాటలు వింటే చుట్టుప్రక్కలవాళ్ళు మీ వ్యక్తిత్వాన్ని తప్పుపట్టవచ్చు" అన్నాడు సర్వేశ్ తన పెదాలతో నా బుగ్గల్ని రాస్తూ.

నాలో వేడి పెరుగుతోంది, కాదు అతను పెంచుతున్నాడు.

"మీలాటి మంచి మనిషి నలుగురిలో అల్లరవడం నేను భరించలేను. మీ సమస్య నాదిగా భావిస్తాను. నాకు తోచిన పరిష్కారం.." అంటూ నా పెదాల్ని అందుకున్నాడు.

నేను జరగబోతున్నది అర్థం చేసుకుని తలుపుల వైపు చూశాను. అవి వేసే వున్నాయి. చాలా తెలివైనవాడు సర్వేశ్ అనుకుని "వద్దు నాకిష్టం లేదు" అన్నాను అతనిని దూరంగా తోస్తూ. కాని అది నాకు సాధ్యం కాలేదు. అతను గట్టిగా పట్టు బిగించాడు.

"పిల్లలు వస్తారు" అన్నాను. ఎంత తప్పు! పిల్లలు రాకపోతే ఫరవాలేదా అని నాలోనేనే అనుకున్నాను. నా కోరిక సెగలు గక్కుతోంది. తప్పు ఒప్పు విషయాలు నా శరీరానికి అవసరం లేకపోయాయి. మనసు వన్‌వేలో ప్రయాణిస్తోంది.

"మా ఇంట్లో ఉన్నారు. మీ గొడవకి వాళ్ళు భయపడి ఏడుస్తూంటే టిఫిన్ పెట్టి, వీడియో గేమ్స్ ఇచ్చాను. నేను వెళ్ళేవరకు వాళ్ళు రారు" అన్నాడు సర్వేశ్ నా చెవులలో.

నా పిల్లల పట్ల అతనికున్న శ్రద్ధకు నా హృదయం కరిగిపోయింది. అతనికి ఎదురు చెప్పలేక నా చేతుల్ని అతని నడుముపై వేసి కళ్ళు మూసుకున్నాను.

అతను నా శరీరాన్ని వీణగా మార్చాడు. దానిని శృతి చేసాడు. కోటి స్వరాలు పలికించాడు.

మూగవోయిన వీణ రాగాలు పలికేసరికి తనువులు పెనవేసుకున్నాయి. ఆవేశంతో ఊయలలూగాయి. స్వేద ముత్యాలు రాలిపడ్డాయి. అందాల సీమల అంచులలో మా ప్రయాణం ఆ రాత్రంతా కూడా సాగిపోయింది. మధ్య మధ్యలో పిల్లల్ని మరిపించి, కాదు కాదు మాయచేసి.

★ ★ ★

ఆ మర్నాడే సర్వేశ్‌కి రెండు వార్తలందాయి. ఒకటి పాప పుట్టిందని! రెండవది అతనికి బెంగుళూర్ ట్రాన్స్‌ఫర్!

ముందుగా వెళ్ళి పాపని చూసి వచ్చాడు.

తర్వాత బెంగుళూర్ వెళ్ళి షిఫ్టింగ్ ఏర్పాట్లు చేసుకుని వచ్చాడు. ఆ తర్వాత ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు.

నేను అతనిని పట్టుకుని ఏడ్చేశాను

## గొప్పతనం

**మల్లికా షెరావత్ గుడ్‌విల్ ఇప్పుడు బాగా పెరిగిపోయిందంటున్నారు. ఇండస్ట్రీకొచ్చిన అతి కొద్ది టైంలోనే హాలీవుడ్ ఫ్యాన్స్‌లు కొట్టేసిన మల్లికని చూసి తోటితారలు ఈర్ష్య చెందుతున్నారు. జాకీచాన్‌తో కలిసి రెండు సినిమాల్లో నటిస్తున్న ఈ భామ షూటింగ్‌లకి ఖచ్చితంగా హాజరవుతూ అందర్నీ కలుపుకుని ముందుకి పోతోంది. ఎలాంటి అరమరికలు లేకుండా అందంగా తయారవుతూ షూటింగ్‌లో ఎంజాయ్ చేస్తోంది. ఎప్పుడూ నవ్వుతూ రాజకుమారిలా తిరుగాడుతోందిట.**

(నా భర్తకు తెలీకుండా) అతను వెళ్ళిన రెండో రోజు ఉదయం జరిగింది... ఓ చిన్న సంఘటన!

★ ★ ★

పాపకి జడ వేస్తున్నాను. నా ఆలోచనలు సర్వేశ్ చుట్టూ అంతగా పరిభ్రమించటం లేదు. అతను వెళ్ళిపోయాకా అతని ధ్యాస తగ్గింది. గిల్టీ కాన్షస్ పెరుగుతోంది. ముఖ్యంగా ఆయన ముందు సర్వేశ్ ప్రస్తావన వచ్చినపుడు నాలో కాస్త ఇబ్బంది కలుగుతోంది.

మావారిని నేను మోసం చేశానేమో అన్న ఫీలింగ్ కల్గినప్పుడల్లా దానికి కారణం ఆయనే అనే నన్ను నేను సమాధాన పరుచుకుంటున్నాను.

''ఏయ్ కదలకే'' అంటూ సరిగ్గా కూర్చోపెడుతూండగా పాప చేతిలోని పెన్ను పై నా దృష్టిపడింది. ''ఎక్కడిదే ఆ పెన్ను?'' చేతిలోకి తీసుకుని అడిగాను.

''నువ్వు కొనమంటే కొనలేదుగా! ఫ్రెండ్ దగ్గర తీసుకున్నాను'' అంది పాప నా చేతిలోని పెన్ను తిరిగి తీసుకుని.

''దొంగతనంగానా?''

నా ప్రశ్నకు పాప జవాబు చెప్పలేదు. నాకొళ్ళు మండింది.

''నీ చదువుకి పెన్ను తక్కువయిందా? పెన్ను కొనకపోతే వేరొకరిది తీసుకుంటావా?'' కోపంగా అడిగాను.

''ఏం నువ్వు కొనవుగాని.. ఫ్రెండ్ ఇస్తే తీసుకుంటే తప్పా'' మూతి ఆరువంకర్లు త్రిప్పుతూ అడిగింది.

దాని పొగరు చూసి నా కోపం నషాళం అంటింది. లాగి దాని నడుము మీద దెబ్బ వేయబోయాను.

దెబ్బ పడేదే.. కాని కొట్టే దానిని సడన్‌గా ఆగిపోయాను.

తనకు కావాల్సిన పెన్ను వేరొకర్ని అడిగి తీసుకోవడం పాప చేసిన తప్పయితే.. మరి నేను!.. నేను చేసిందేమిటిట!

నా చెయ్యి క్రిందకి జారిపోయింది!

దాని జడ పూర్తి చేసేసి కుర్చీలో కూలబడ్డాను.

ఈ ప్రపంచంలో ఏ వ్యక్తి తాను ఆశించినవన్నీ పొందలేడు. ఏదో విషయంలో సర్దుబాటు చేసుకోక తప్పదు.

ముఖ్యంగా సంసారంలో-

నా భర్త మంచివాడే కాని ఆ త్రాగుడు లేకపోతే.. ఆ సిగరెట్ అలవాటు లేకపోతే.. ఆ పేకాట ఆడకపోతే.. అతిగా వాగకుండా ఉంటే.. అనుమాన రోగం లేకపోతే.. ఇలా ఎన్నెన్నో సర్దుబాట్లు.. ఎన్నో కాపురాలలో!

ఇంట్లోకి కలర్ టి.వి.. అది వుంటే ఫ్రిజ్.. ఇంకా వాషింగ్ మెషీన్.. ఇలా ఎన్నో కావాలి!

ఇవన్నీ నాకున్నాయి. నా భర్త త్రాగడు! సిగరెట్ కాల్చడు! నన్ను కొట్టడు! మరి ఎన్నో ఉన్నా కూడా.. సంసార సుఖం అనే ఒక్కదానికి నేనెందుకు అంత ప్రాముఖ్యతనిచ్చాను? అదొక్కటి వుంటే మిగిలినవేవి లేకపోయినా నేను భరించగలిగేదానినా?

మరి నా నుండి ఆయనకు లోట్లు ఏం లేవా?

ఈరోజు మగవాళ్ళ గొంతెమ్మ కోరికలకంతే లేదు.

నేను చదువుకోలేదంతగా, ఉద్యోగం లేదు.

సంపాదన లేదు.

మావాళ్ళ నుండి కట్నంగాని, కానుకలుగాని ముట్టలేదు.

నా వంట అద్భుతంగా వుండాలని కోరడంగాని, మరే విషయలో ఇలా వుండమని ఆంక్షలు పెట్టలేదు. ఎందుకంటే నా వంట ఏవరేజ్. నాకు ఫ్యాషన్లు తెలీవు. ఆయన ఫ్రెండ్స్, భార్యల మాదిరిగా మాట్లాడలేను.

మరి ఆయన నన్నెందుకంత ప్రేమగా చూసుకుంటున్నారు? ఆయన మంచితనానికి నేను పెట్టిన పేరు 'పప్పుసుద్ద!' ఛీ. ఎంత బుద్ధితక్కువ పని చేశాను?

సర్వేశ్ మాటేమిటి? నా అవసరాన్ని ఆసరాగా వాడుకున్నాడు. సానుభూతిని అస్త్రంగా వాడాడు. ఓదార్పునిచ్చి తన కోర్కె తీర్చుకున్నాడు. తన భార్యకి అన్యాయం చేశాడు!

అతనిని నా భర్తతో పోలిస్తే!

నా భర్త కాలిగోటికి సరిరాడు సర్వేశ్!

కేవలం కొన్ని గంటల సుఖం కోసం జీవితాంతం బాధపడే పనిచేసాను.

ఇప్పుడు చేసిందంతా చేసేసి ఏడిస్తే లాభం ఏమిటి?

ఆడదానికి భర్త అండ కావాలి. లోటు ఉందని భర్తని చులకన చేస్తే మరో మగాడు దానిని బలహీనతగా మార్చి తన అవకాశంగా చేసుకొని ఆ అవకాశాన్ని చేజిక్కించుకుంటాడు. పైగా తప్పంతా ఆడదానిదే అని తేల్చిపారేస్తుంది ఈ మగప్రపంచం.

అందుకే- ఆడదానిగా పుట్టడం తప్పే!

★ ★ ★

నేను పాతకాలం నాటి ఆడదానిలా వెర్రి ఆలోచనలు చెయ్యలేదు.

ఏ పిల్లల ముందు నా భర్తని తిట్టి పాడు బ్రతుకు అని అన్నానో అదే పిల్లల ముందు నా పుట్టినరోజున ఆయన తెచ్చిన చీర కట్టుకుని ఆయన కాళ్ళకు మొక్కి ''మీరే నా దేవుడు'' అని చెప్పి లెంపలేసుకున్నాను.

ఆయన నవ్వి ''నువ్వు నిజంగా అమాయకురాలివే'' అన్నారు పిల్లల్ని, నన్ను దగ్గరకు తీసుకుంటూ. ఆయన ఎప్పుడూ చెప్పే డైలాగ్ గుర్తొచ్చి పైకి అనేశాను. ''ఐ ప్లస్ యూ ఈజ్ వుయ్''.

☆

## ఆనందం

అవకాశాలు సన్నగిల్లినప్పుడు వచ్చిన చిన్ని అవకాశాన్నే సద్వినియోగం చేసుకోవాలి. 'వాస్తుశాస్త్ర' పేరుతో నిర్మిస్తున్న కొత్త చిత్రం తనకి మంచి అవకాశాల్ని తెచ్చిపెడుతుందని ఆశాభావంతో ఉంది సుస్మితాసేన్. సౌరవ్‌నారంగ్ రూపొందిస్తున్న ఈ చిత్రం త్వరలో పూర్తికానుంది. 'ఈ చిత్రంలో నా పాత్ర అభిమానుల్ని అలరిస్తుంది. ఎందుకంటే నన్ను ఎలా చూడాలనుకుంటున్నారో అలా కన్పించనున్నాను' అంటోంది. ఆమె మాటలు, ఆమె ఆశలు ఏ మేరకు నిజమవుతాయో కాలమే సమాధానం ఇస్తుంది. లెటజ్ వెయిట్ అండ్ సీ.

